


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

ఆదివారం | 15 జూన్ 2025 పేజీలు 8




రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం జిల్లాకు పరిశ్రమలు తీసుకుని రావడానికి, విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నదని పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. శనివారం ఉదయం కర్నూలు పట్టణ ఉస్మానియా కాలేజీ ఆవరణలో నిర్మించిన రాష్ట్రీయ ఉచ్ఛతర శిక్ష అభియాన్ ( రూసా ) ఆధ్వర్యంలో ఒక కోటి రూపాయలతో నిర్మించిన అదనపు తరగతుల భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు ,మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, అధికారులు పాల్గొన్నారు.

# విద్య, ఉద్యోగ కల్పనకు ప్రాధాన్యం

**కర్నూలు, మేజర్ న్యూస్ :** జిల్లాకు పరిశ్రమలు తీసుకుని రావడానికి, విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నదని పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉస్మానియా కళాశాల పూర్వపు విద్యార్థి అయిన తాను రాష్ట్ర మంత్రిగా రూసా నిర్మించిన అదనపు తరగతుల భవనాలను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కళాశాలలోని సిబ్బంది అందరితోనూ పరిచయాలు ఉన్నాయని తెలిపారు. ఈ కళాశాలలో చదువుకున్న వారిలో చాలామంది విదేశాల్లో స్థిరపడ్డారని , రాజకీయాల్లో కూడా రాణిస్తున్నారని తెలిపారు. ఈ కళాశాలలో మంచి అనుభవం ఉన్న సిబ్బంది ఉన్నారని విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజును ఉద్దేశించి లెక్చరర్ గా అనుభవం ఉన్న మీరు ఈ కాలేజీ విద్యార్థులకు లెక్చరర్ గా మరియు లోక్ సభ సభ్యునిగా సంపాదించిన అనుభవాన్ని పంచుకోవాలని మంత్రి కోరారు . 2018 వ సంవత్సరం లో మొదలుపెట్టిన ఈ భవనాలను రాష్ట్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కాలంలో ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ నిర్మాణ పనులని కూడా పూర్తి చేస్తామని తెలియజేశారు . గత ప్రభుత్వ ఐదు సంవత్సరాల కాలంలో అభివృద్ధి జరగలేదని తెలియజేశారు.

2లో

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- 67.27 లక్షల మందికీ తల్లికి వందనం అమలు
- రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. శనివారంనాడు బనగానపల్లె పట్టణంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ తల్లికి వందనం పథకం ద్వార 67.27లక్షల మందికి లబ్ది చేకూరిందని ఎన్నికల్లో ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలలో భాగంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ పథకం ద్వార కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం అమలు చేశామని అన్నారు. అర్హులందరికీ పథకం చేరడంతో మహిళల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నాడు జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో 42లక్షల మందికి మాత్రమే లబ్ది చేకూరితే నేడు 67.27లక్షల మందికి లబ్ది చూకూరిందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు.

మిగతా 2లో

## ఆపదలో ఉన్న వారికి

# రక్తదానం చేయాలి

- కర్నూలు జిల్లా కలెక్టర్ రంజీత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎవరైనా ఆపదలో కానీ, అత్యవసర పరిస్థితుల్లో ఉన్నప్పుడు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అన్నారు. శనివారం స్థానిక రెడ్ క్రాస్ సొసైటీ ఆవరణలో వైద్య ఆరోగ్య శాఖ, రెడ్‌క్రాస్ సొసైటీ ఆద్వర్యంలో ప్రపంచ రక్తదాత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో రక్తదానాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి ఏడాది జూన్ 14న ప్రపంచ రక్తదాత దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. అన్ని దానాల కన్నా ప్రాణాలు నిలిపే రక్తదానం చాలా గొప్పదన్నారు. రక్తదానం చేయడం ఆరోగ్యానికి కూడా ఎంతో మంచిదన్నారు. ఈ ఏడాది రక్తం ఇవ్వండి, ఆశను ఇవ్వండి కలిసి మనం ప్రాణాలను కాపాడుకుందాం అనే థీమ్‌తో ప్రపంచ రక్తదాతల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ప్రజల్లో రక్తదానం మీద అవగాహన కల్పించి రక్తదానం చేసే విధంగా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా పలువురు రక్తదానం చేశారు. వారికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలుపుతూ సర్టిఫికేట్లను అందచేశారు. కార్యక్రమంలో డిఎంహెచ్‌ఓ డా. శాంతికళ, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డా.కెజీ గోవిందరెడ్డి, కర్నూలు డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ట్రెజరర్ రఘునాథ్‌రెడ్డి, మాజీ చైర్మన్ శ్రీనివాసులు, కమిటీ మెంబర్లు అరుణ, మధుసూదన, భీమా శంకర్‌రెడ్డి, బాబురాజు, కెవి సుబ్బారెడ్డి, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కలెక్టర్ పి రంజిత్ బాషా

# యోగా ద్వారా మానసిక బత్తిడిని దూరం చేసుకోండి

## నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రతిరోజు యోగాసనాలు ఆచరించి మానసిక ఒత్తిడికి దూరం కావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు. ఈనెల 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధ వారం పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో మాస్ డెమో యోగా కార్యక్రమాన్ని జిల్లా కలెక ్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. జాయిం ట్ కలెక్టర్ విష్ణుచరణ్, డిఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణ, ఆయుష్‌శాఖ సీనియర్ మెడిక ల్ అధికారి డాక్టర్ యశోధర వివిధ యోగా అసోసియేషన్ సభ్యులు, విద్యార్థినీ, విద్యార్థు లు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ రాజ కుమారి మాట్లాడుతూ ప్రతిరోజు యోగాను ఆచరించి శారీరకంగా, మానసికంగా, ఉల్లా సంగా, జీవితంలో ఎలాంటి ఒత్తిళ్ళకు గురికా కుండా ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు జిల్లా, మున్సిపల్, మండల, గ్రామస్థాయిలో నెల రోజులపాటు యోగాంధ్ర-2025 కార్యక్ర మాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖలో ప్రధాన మంత్రి పాల్గొంటున్నారని అదే సమయంలో



యోగాసనాల్లో పాల్గొన్న కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్

మిగతా 2లో

# అంతర్ రాష్ట్ర నిందితుల అరెస్ట్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లాలో పలు ప్రాంతాలతో పాటు విజయనగరం, ప్రకాశం జిల్లాల్లో జరిగిన పలు దొంగతనాల కేసుల్లో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు తెలిపారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు సిసిఎస్ సిఐ సురేష్ కుమార్, నంది కొట్కూరు సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డిలతో కలిసి ఆయన విలేఖరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. నందికొట్కూరు పట్టణంలోని బాలాజీ నగర్‌లో ఇంటికి వేసిన తాలం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి దొంగతనం చేసిన వేముల శివశంకర్, గుత్తికొండ పవన్‌కుమార్‌లను ఆత్మకూరు రోడ్డులోని కెజి రోడ్డు సుంకులమ్మ గుడి వద్ద అదుపులోకి




2లో

పాత్రికేయులతో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు

# విద్య, ఉద్యోగ కల్పనకు ప్రాధాన్యం

**(మొదటిపేజి తరువాయి..)**

జిల్లాలో పరిశ్రమలను తీసుకుని వచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత తాను తీసుకుంటు న్నానని , కావున విద్యార్థులు చదివిన , చదువు తున్న డిగ్రీలతో పాటు అదనంగా ఉద్యోగం సాధించ టానికి అవసరమైన విజ్ఞానాన్ని సమపార్జించు కోవాలని కోరారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల సంక్షేమం కొరకు చాలా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. ఈ కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా విద్యార్థులకు మేలు చేసే కార్యక్రమాలు నిర్ణయాలు తీసుకుంటూ ఉండదని తెలిపారు.స్థానిక ప్రజల కోరిక మేరకు ఉస్మానియా కళాశాలలో వాకింగ్ ట్రాక్ నిర్మించే చర్యలు తీసుకుంటామని మంత్రి తెలియజేశారు. కర్నూలు పాతబస్తీలో రోడ్లు ఇరుకుగా ఉన్నాయని కావున స్థానిక ప్రజలు రోడ్లు వెడల్పు చేయటానికి సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ రూసా నిధులతో అదనపు తరగతుల నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కర్నూలు పర్యటనకు వచ్చినప్పుడు డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ స్థలాలను చూపించి వాటి నిర్మాణాలను త్వరగా పూర్తిచేసే చర్యలు తీసుకోవాలని కోరామని తెలియజేశారు. ఉస్మానియా కాలేజీ తో తనకు చాలా అనుబంధం ఉన్నదని ఎంపీ తెలుపుతూ తాను 1994- 96 సంవత్సరాల లో ఎంఎస్సీ, బీఈడీ పరీక్షలు ఈ కళాశాలలోనే రాశానని గుర్తు చేసుకున్నారు..ఈ కళాశాల విద్యార్థి ఆయన మంత్రి భరత్ ఈ కళాశాల లో అదనపు భవనాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ స్థానిక ప్రజల కోరిక మేరకు ఉస్మానియా కాలేజీ లో వాకింగ్ ట్రాక్ కు చర్యలు తీసుకుంటామని అలాగే ట్రాఫిక్ అంతరాయం లేకుండా రోడ్ల వెడల్పు చేసే కార్యక్రమాలు చేపడతామని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ ఎస్ ఎస్ ముజామిల్, సెక్రటరీ, కరస్పాండెంట్ ఆజ్రా జావేద్, రూస ఇంచార్జ్ డాక్టర్ ఎస్. గజని, కార్పొరేటర్ పరమేష్ , కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



**మేమూ ఈ కాలేజీ విద్యార్థులమేనంటూ... బెంచీలపై కూర్చుని పాత రోజులను నెమరు వేసుకున్న మంత్రి టీ జీ భరత్, ఎంపీ నాగరాజు**

# మాయమాటలకు మోసంపోయాం

**– మా పొలాలను ఎవరూ కబ్జాచేయలేదు**

**– పొలాలను కబ్జా చేయలేదంటూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు**



**విలేకర్ల ముందు వాపోతున్న రైతులు**

**కోసిగి మేజర్ న్యూస్:** చిత్తనకల్ గ్రామానికి చెందిన రైతు పొలాలను ఎవరూ కబ్జా చేయలేదని చిర్తనకల్లు రైతులు గోపాల్, మారెన్న, సన్నప్ప పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేయ డం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిత్తనకల్లు గ్రామంలోని రైతులకు సంబంధించిన పొలాలను వైకాపా నాయకులు మురళీరెడ్డి కబ్జా చేసినట్లు పత్రికలో రావడం జరిగిందన్నారు. అయితే పత్రికలో వచ్చినది వాస్తవంకాదని, మా పొలాలను ఎవరూ కబ్జా చేయలేదని వారు తెలిపారు. గురువారం చిర్తనకల్లు గ్రామానికి చెందిన కుప్పగల్ మహదేవ అనే వ్యక్తి పాసుపుస్తకాలు చేపిస్తానని మాయమాటలు చెప్పి కోసిగికి తీసుకురావడం జరిగిందన్నారు. ఉన్న భూమి సాగుచేసుకుంటున్న మాకు కొన్ని ఎకరాలకు పాస్‌పుస్తకం మంజూరయ్యిందని మిగిలిన భూమికి పాసుపుస్తకాలు రాలేదు. అయితే ఈవిషయాన్ని కుప్పగల్లు మహదేవ మిగిలిన భూమికి పాసుపుస్తకాలు ఇస్తానని మాయమాటలుచెప్పి బిజేపి నాయకులతో కలిపారని ఆ తరువాత మాయమాటలుచెప్పి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో యస్ఐ సమక్షంలో పెట్టడం జరిగిందన్నారు. అయితే ఉదయం పత్రికల్లోను రావడంతో మేము ఎవరిపైనా ఫిర్యాదుచేయలేదని మాయమాటలుకు మోసపోయామని మా పొలాలను ఎవరూ కబ్జా చేయలేదని ప్రస్తుతం మా పొలాల్లో సాగులో ఉన్నామంటూ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసినట్లు తెలిపారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం – మంత్రి బి.సి

**(మొదటిపేజి తరువాయి..)**

సూపర్ సిక్స్ పథకాలలో ఒక్కొక్కటిగా అమలు చేసి ముందుకు సాగుతున్నా మన్నారు. దాదాపుగా 8000వేల కోట్లు నిధులు కేటాయించి 67లక్షల మంది ఖాతాల్లో సొమ్ము జమచేశామన్నారు. కూటమి పాలనలో తమ జీవితాలు సంతోషంగా ఉన్నాయని ప్రజలే చెబుతున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బి.సి, మైనార్టీ వర్గాలు కూడా ఈ పథకం ద్వార ఎంతో లబ్ధిచూకూరిందన్నారు. ఒక ఇంట్లో నలుగురు ఉన్నా ఐదుగురు ఉన్నా ప్రతి ఒక్కరికీ ఈ పథకాన్ని అమలు చేశామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యువనేత నారాలోకేష్ ఇచ్చిన హామి మేరకు స్కూల్ తెరిచే తొలిరోజే తల్లికి వందనం అమలు చేశామన్నారు. వైసీసీ నాయకులు కేవలం రాజకీయ ఉనికిని కాపాడుకోవ డానికి చేసే విమర్శలను ప్రజలు పట్టించుకోరన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తరపున పోరాటం చేయాలి కానీ కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం కావడం దురదుష్టకరమని అన్నారు. ఒక ఏడాది పాలన పూర్తి కాకుండానే అప్పుడే అధికారంలోకి వస్తామని వైసీపీ నేతలు పగటి కళలు కంటున్నారన్నారు. 2029లో కూడా కూటమి ప్రభుత్వానికి ప్రజలు మళ్లీ పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు. ఆగష్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తామని జూన్ నెలలోనే అన్నదాత సుకీభవ పథకం కూడా అమలు చేస్తున్నామని ప్రజా సంక్షేమానికి పెట్టింది పేరు కూటమి ప్రభుత్వమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంబాల రామకృష్ణా రెడ్డి, బురానుద్దీన్, ఎర్రగుడి భాస్కర్ రెడ్డి, పి.వి కుమార్ రెడ్డి, తులసి రెడ్డి, భూషన్న, ఖాసీం, కృష్ణానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన తోట శివారెడ్డి



**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** బనగానపల్లె మంత్రి బి.సి జనార్థన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సి.ఎం రిలీఫ్ ఫండ్) కింద దరఖాస్తు చేసుకున్న ఇటిక్యాల గ్రామానికి చెందిన పెరుమాళ్ల పక్కీరమ్మకు రూ. 21,500 చెక్కును రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ బి.సి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటిక్యాల టీడీపీ నాయకుడు తోట శివారెడ్డి పంపిణీ చేయడం జరిగింది. దీంతో చెక్కు అందుకున్న లబ్ధిదారుడు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల టీడీపీ నాయకుడు తోట పరమేశ్వర రెడ్డి, తోట విశ్వనాథ రెడ్డి మరియు పెరుమాళ్ల శంకర్ పాల్గొన్నారు.

# పలు దొంగతనాల కేసుల్లో అంతర్ రాష్ట్ర నిందితుల అరెస్ట్

**– అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు**



**పట్టుబడిన బంగారం, వెండి ఆభరణాలు**

**(మొదటిపేజి తరువాయి..)**

తీసుకున్నట్లు తెలిపారు. నంద్యాల తాలూకాలో 2 కేసులు, నందికొట్కూరులో 2 కేసులు, నంద్యాల త్రీ టౌన్‌లో 1 కేసు, వెలుగోడు పరిధిలో 1 కేసు, విజయనగరం జిల్లా భోగాపురం పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసుల్లో 394 గ్రా. బంగారం, 326 గ్రా. వెండి ఆభరణాలతో పాటు ల్యాప్‌టాప్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బంగారం, వెండి ఆభరణాలతో పాటు ల్యాప్‌టాప్ విలువ సుమారు రూ.39 లక్షలు ఉంటాయని అన్నారు. నందికొట్కూరు పోలీసు స్టేషన్ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశామని అన్నారు. గతంలో ఈ ఇద్దరు నిందితులు గుంటూరు, కడప, కర్నూలు, నెల్లూరు, విశాఖపట్నం, ఈస్ట్ గోదావరి, రాజమండ్రి, అనంతపురం, అన్నమయ్య, ప్రకాశం జిల్లాలతో పాటు నంద్యాల జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్‌ల పరిధిలో జరిగిన ఇంటి దొంగతనాల కేసుల్లో నిందితులు అన్నారు. నిందితులు గతంలో చేసిన దొంగతనాల్లో నెల్లూరు, కడప, గుంటూరు జైళ్లకు వెళ్లి వచ్చారని అన్నారు. మొదటి నిందితుడు వేముల శివశంకర్ పై 21 దొంగతనాల కేసులు, రెండవ నిందితుడు గుత్తికొండ పవన్ కుమార్ పై 36 కేసులు ఉన్నాయని అన్నారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యం చూపించిన నందికొట్కూరు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, కానిస్టేబుల్లు బాలకృష్ణ, ఓబయ్య, సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ ఇబ్రహీం, యేసుదాసు, చంద్రశేఖర్, కానిస్టేబుల్లు గంగారాం, చిన్నమద్దిలేటి, మాలిక్ బాషా, కృష్ణమనాయుడు, నాగరాజు, వెంకటేశ్వర్లును డిఐజి కోయా ప్రవీణ్ కుమార్, ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబులు అభినందించారు. శివశంకర్‌ది తెలంగాణా రాష్ట్రంలోని నల్గొండ జిల్లా మిర్యాలగూడ ప్రాంతం కాగా, గుత్తికొండ పవన్‌కుమార్‌ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా గాంధీనగర్ అని తెలిపారు.

# యోగా ద్వారా మానసిక ఒత్తిడిని దూరం చేసుకోండి

**(మొదటిపేజి తరువాయి..)**

జిల్లా అంతటా గుర్తించిన ప్రదేశాలలో యోగా నిర్వహణకు మాస్ డెమో చేపటా ట్రమన్నారు. 16న టెక్కె మార్కెట్ యార్డులో 5వేల మందితో:యోగాంధ్ర మాసోత్స వాలలో భాగంగా ఈనెల 16వ తేదీన నంద్యాల పట్టణంలోని టెక్కె మార్కెట్ యార్డులో 5వేల మందితో మెగా యోగా కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అందరూ పాల్గొనాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఉదయం 10-30గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు.

# టీడీపీ ప్రభుత్వ హయామంలో విద్యాభివృద్ధి సాధ్యం



**విద్యార్థులకు బ్యాగ్స్ పంపిణి చేస్తున్న నాయకులు**

**హొళగుంద,మేజర్‌న్యూస్:** టీడీపీ ప్రభుత్వ హయామంలో విద్యాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ సీనియర్ నాయకుడు బోయ మల్లికార్జున అన్నారు .హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠశాల కమిటి ఛైర్మన్ బోయ లక్ష్మి చేతుల మీదగా విద్యర్థులకు స్కూల్ బ్యాగ్స్‌ను పంపిణి చేశారు.ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతు ప్రభుత్వం తల్లికి వందన కార్యక్రమంలో ఒక కుటుంబంలోఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి రూ.13 వేలు చోప్పున తల్లుల ఖాతాలో జమ చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. పాఠశాల విద్యార్థులకు మినరల్ వాటర్ సౌకర్యాం కల్పిస్తున్నట్లు చెప్పారు.అన్ని విధాలుగా పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యాక్రమంలో గ్రామ టిడీపీ నాయకుడు మహేశ్,పాఠశాల ప్రధానోపాధ్యాయు లు,ఉపాధ్యాయులు,కమిటి సభ్యులు పాల్గోన్నారు.

# రాజకీయ కక్షసాదింపుతోనే న్యాయవాధిపై దాడి

**★ కర్నూలు మాజీ ఎంపి బుట్టారేణుక**

**★ వైకాపా లీగల్ అడ్వయిజర్ గురురాజరావుకు పరమార్శ**



**న్యాయవాది గురురాజరావును పరమార్శిస్తున్న బుట్టా కుటుంబ సభ్యులు**

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజ కవర్గాల్లో వైకాపాకు లీగల్ న్యాయవాధిగా ఉన్న సీనియర్ వకీల్ అయిన గురురారావుపై మాలపల్లి తెలుగుదేశం నాయకులు రాజకీయ కక్ష సాదింపుతో హతమార్చాలను కోవడం దారుణంగా ఉంద ంటూ కర్నూలు మాజీ ఎంపి, ఎమ్మిగనూరు వైకాపా సమన్వయకర్త బుట్టారేణుక పేర్కోన్నారు. శనివారం ఎమ్మిగనూరు పట్టణంలోని గాంధినగర్‌లో నివాసం ఉంటున్న ఆయన ఇంటికి వెల్లిన బుట్టారేణుక, బుట్టా నీలకంఠప్ప, బుట్టా ప్రతుల్ న్యాయవాది గురురా జారావును పరమార్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురురాజారావుపై దాడి చెయ్యు డం కాక తనను హత మార్చాలను కోవడం లాంటి నీచ రాజరాజకీయాలు తెలుగుదేశం పార్టీ వారికే చెల్లుబాటు అవుతుందన్నారు. విబేదాలను సామరస్యంగా పరిష్కారం చూపుకోవాలి కానీ ఇలాంటి దుచ్చర్యలకు పాల్పడటం హేయమైన చర్యగా ఉంటుందన్నారు. తెదేపా అధశికారంలోకి వచ్చాక మహిళలకు ఎలాగు రక్షణ లేకుండా పోయింది.. ఇలా ఓ న్యాయవాదికి రక్షణ లేకుంటే ఇక సాదారణ ప్రజలకు ఎలాంటి రక్షణ ఉంటుందో అర్థం అవుతుందన్నారు. అదికారులు తక్షణమే దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వారివెంట నందవరం, ఎమ్మిగనూరు పట్టణ వైకాపా నాయకులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## రాష్ట్రస్థాయి అంధుల చెస్ పోటీలు ప్రారంభం




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** లూయీ బ్రెయిలీ అంధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జీవన జ్యోతి అంధుల వసతి గృహం ప్రాంగణంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి అంధుల చెస్ పో టీలు శనివారం పోలూరు రోడ్డులో ఉన్న జీవనజ్యోతి అంధుల సంక్షేమ వసతి గృహంలో ప్రారంభమ య్యాయి ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ ఫర్ బ్లైండ్ అనుబంధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో రెండవ రాష్ట్రస్థాయి అంధుల చెస్ పోటీలు శని ఆది వారాలలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్ఎండి ఫిరోజ్, రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలు లాంచనంగా ప్రారంభించారు. డాక్టర్ రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ అంధులు అన్ని రంగాలలో అభి వృద్ధి చెందాలని, క్రీడలలో కూడా రానించి ఆత్మవి శ్వాసంతో ముందుకు వెళ్లాలని కోరారు. ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దివ్యాం గుల పెన్షన్ 3000 నుండి 6000 వరకు చేసింద ని గుర్తు చేశారు. క్రీడల్లో కూడా దివ్యాంగులను ప్రోత్సహించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూతన క్రీడా పాలసీ లో దివ్యాంగ క్రీడలకు ప్రత్యేక ప్రణాళిక ప్రకటించారని తెలిపారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ క్రీడాకోటాలో దివ్యాంగులకు కూడా అవకాశం కల్పిస్తూ కొత్తగా ఉత్తర్వులు జారీ చేశారని దివ్యాంగుల క్రీడాకారులకు ప్రోత్సాహామి స్తూ నిర్ణయం తీసుకున్న చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. అంధుల రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో వివిధ జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారని, పదిమంది అంతర్జాతీయ స్థాయిలో పాల్గొన్న వారు కూడా ఉన్నారన్నారు. పోటీలలో విద్యార్థులకు షీల్డు నగదు బహుమతులు డాక్టర్ రామకృష్ణారెడ్డి, భోజన వసతి క్రీడా దుస్తులు భవ నాసి జ్యువెలర్స్ తరపున భవనాసి నాగ మహేష్ సౌజన్యంతో అందించారు. తదుపరి ఫిరో జ్ రామ కృష్ణారెడ్డి చదరంగం బోర్డుపై పావులు కదిలించి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్. సి . సి కల్నల్ ఫిలిప్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు ఖలీల్, జీవనజ్యోతి పాఠశాల నిర్వాహకుడు వలి భాష,భవనాసి నాగ మహేష్, యాతం చంద్రమౌళీశ్వర రెడ్డి, జోజి రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## దేవాలయ భూములకు వేలం పాటలు



**బండి ఆత్మకూరు, రూరల్ మేజర్ న్యూస్ :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాల్వ గ్రామంలోని నాలుగు దేవాలయ భూములకు సంబంధించి దేవాదాయ శాఖ అధికారులు శనివారం వేలం పాటలు నిర్వహించారు. కడమలకాల్వ శివ నందీశ్వర, చెన్నకేశవ స్వామి, వెంకటేశ్వర స్వామి, భైరవ స్వామి దేవాలయాలకు సంబంధించిన భూములను ఏడాది పాటు కౌలు నిమిత్తమై వేలం పాటలను నిర్వహించారు. నందీశ్వర దేవస్థానం కు సంబంధించి 23.28 ఎకరాలు ఉండగా గత సంవత్సరము రూ.4.69 లక్షల రూపాయల కు వేలంపాటలు నిర్వహించగా ఈ సంవత్సరం రూ.5.22 లక్షలు ఐదు లక్షలకు దక్కించుకున్నారు. రూ.5300 రూపాయల ఆదాయం లభించింది. చెన్నకేశవ స్వామి దేవస్థానం కు సంబంధించి 35.12 ఎకరాలు ఉండగా గత సంవత్సరం 7,70,000 రూపాయలకు వేలం నిర్వహించగా ఈ సంవత్సరం 843 వేలకు వేలం జరిగింది. ఇక్కడ కూడా 73 వేల రూపాయల ఆదాయం వచ్చింది. వెంకటేశ్వర స్వామి కి సంబంధించి 4.04 ఎకరాలు ఉండగా గత సంవత్సరం లక్ష అరవై ఎనిమిది వేల రూపాయలకు పోగా ఈ సంవత్సరం లక్ష 66 వేల రూపాయలకే వేలం జరుగగా 2000 రూపాయల ఆదాయం తగ్గిపోయింది. శ్రీ భైరవ స్వామి దేవస్థానం కు సంబంధించి పది పాయింట్ 70 ఎకరాలు ఉండగా గత సంవత్సరం రెండు లక్షల 34 వేల రూపాయలకు వేలం పోగా ఈ సంవత్సరం నాలుగు లక్షల 6 వేల రూపాయలకు వేలంపాట జరిగింది దీంతో ఇక్కడ లక్ష 72,000 ఆదాయం వచ్చింది. ఈ భూముల బహిరంగ వేలం కార్యక్రమంలో పర్యవేక్షణాధికారిగా రామలింగారెడ్డి, గడివేముల దేవస్థానంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ తో పాటు బండి ఆత్మకూరు ఎస్ఐ జగన్మోహన్,పోలీస్ సిబ్బంది దేవస్థానం అర్చకులు గ్రామ పెద్దలు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 16వ తేదీన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**- అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు - జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**

**కర్నూలు , మేజర్ న్యూస్ :** జూన్ 16 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ఉంటుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు :** అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉం దో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు Meekosam.ap.gov.in వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

## ఆర్.సి.రెడ్డి విద్యాసంస్థల అధినేత మృతి..!



**పగిడ్యాల మేజర్ న్యూస్ :** మం డల కేంద్రమైన పగిడ్యాల గ్రా మానికి చెందిన మాజీ సర్పం చ్ దివంగత పుల్యాల శేషి రెడ్డి చిన్న కుమారుడు మాజీ జడ్పి టిసి పుల్యాల నాగిరెడ్డి సోదరు డు విద్యా సంస్థల అధినేత ఆర్.సి.రెడ్డి విద్యాసంస్థల అధినేత పుల్యాల రామచంద్రారెడ్డి మృతి చాలా బాధాకరమని నందికొ ట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు. శనివారం పుల్యాల రామచం ద్రారెడ్డి పార్థివదేహానికి పులమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంస్థల ద్వారా ఎంతోమంది పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించిన ఘనతనికి ఆయనకు దక్కింది అన్నారు. టిడిపి మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి పుల్యాల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పుల్యాల రాజశేఖర్ రెడ్డి, బొగ్గుల దామోదర్ రెడ్డి , విజయ్ కుమార్, బోయ వెంకటేశ్వర్లు, శీను, పగడం శేఖర్, గోకారి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేద్దాం..ప్రాణాలను కాపాడుదాం..

**ద్రోణాచలం సేవా సమితి సభ్యులు**



మాట్లాడుతున్న సభ్యులు, ప్రిన్సిపాల్

**డోన్, మేజర్‌న్యూస్:** ఆపద, అత్యవస సమయాలలో ఎంతో విలువైన రక్తాన్ని బాదితులకు అందించి ప్రాణాలను కాపాడాలని ద్రోణాచలం సేవా సమితి స భ్యులు పేర్కొన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని స్థానిక శ్రీసుధ బాయ్స్ క్యాంపస్ నందు రక్తదానం గురించి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ద్రోణాచలం సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ ఆపద సమయంలో మనం బాదితులకు రక్తాన్ని అందించి విలువైన ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం రక్తదానం చేయడం వల్ల ప్రయోజనాల గురించి వివరించారు. అదేవిధంగా ద్రోణాచలం సేవా సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి సభ్యులను శ్రీసుధ విద్యాలయ హెచ్ ప్రిన్సిపాల్ ఫర్జానాఖనం, శ్రీసుధ బాయ్స్ క్యాంపస్ ప్రిన్సిపాల్ మ్యారీచార్లెస్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ద్రోణాచలం సేవా సమితి సభ్యులు కరాటే మాస్టర్ రమణ, రఫీ, ఫోటోగ్రాఫర్ బాబా, శివారెడ్డి, షబ్బీర్, మనోజ్‌లు పాల్గొన్నారు.

## సాయి బాబా ఆలయానికి ఐదు లక్షల విరాళం..



విరాళం అందచేస్తున్న దృశ్యం

**డోన్ రూరల్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని నూతన సాయిబాబా ఆలయ అభివృద్ధికి కర్నూల్ కు చెందిన ఎరిస్ ఆగ్రో లిమిటెడ్ అధినేత ఆవుల సురేష్ కుమార్ ,కృష్ణప్రియ దంపతులు ఐదు లక్షల తొమ్మిది రూపాయల విరాళాన్ని అంద చేశారు. శనివారం సాయిబాబా ఆలయ ఆవరణంలో రాష్ట్ర విత్తనా భివృద్ధి సంస్థ చైర్మన్,ఆలయ కమిటీ అధ్యక్షుడు ధర్మవరం సుబ్బారెడ్డి చేతుల మీదు గా నగదు అందచేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆలా మల్లికార్జున రెడ్డి,పార్థసారథి,మహేశ్వర రెడ్డి,శ్రీరాములు పాల్గొన్నారు.

## 23న జరిగే పరుగులో పాల్గొందాం

**- మాజీ మంత్రి కేఈ ప్రభాకర్**




**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :**

ప్రపంచ ఒలంపిక్ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన సోమవారం నగరంలో ఒలంపిక్ డే రన్ నిర్వహించడం జరుగుతుందని ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్,మాజీ మంత్రి కె.ఈ. ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నగరంలోని కె.ఈ ప్లాజా లో ఏర్పాటుచేసిన ఒలంపిక్ రన్ లోగోను శనివారం ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒలంపిక్ పరుగులో ప్రతి ఒక్కరం భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. నగరంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు అలాగే జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడలను ప్రోత్సహించే ప్రతి ఒక్కరు ప్రాతినిధ్యం వహించాలన్నారు .ఈ పరుగు నగరంలోని నాలుగు ప్రాంతాలు అనగా స్టేడియం వన్ టౌన్ పోలీస్ స్టేషన్, సిల్వర్ జూబ్లీ కాలేజ్, చెన్నమ్మ సర్కిల్ ప్రాంతాల నుండి ర్యాలీ ప్రారంభమై రాజ్ విహార్ కు చేరుకొని అక్కడి నుండి మౌర్యాని మీదుగా కొనసాగుతూ అవుట్ డోర్ స్టేడియం కు చేరుకోవడం జరుగుతుంది. కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కేఈ జగదీష్ కుమార్, జి శ్రీనివాసులు, సీఈవో విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు షరీఫ్ అహ్మద్, క్రీడా సంఘాల ప్రతినిధులు రుద్రారెడ్డి, అవినాష్, సతీష్ కుమార్, కబడ్డీ సంఘం కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుయువత అధ్యక్షుడు సుధాకర్‌గౌడ్‌కు ప్రశంసపత్రం

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నందమూరి తారరామరావు జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ తెలుగుయువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్ కేఈ.శ్యాంబాబు పత్తికొండ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శనివారం కర్నూలు నగరంలో నిర్వహించిన ప్రపంచ రక్తదాన దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ రంజిత్‌భాష చేతుల మీదుగా తెలుగుయువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్ ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందుకున్నారు.

## సుంకేసుల నుంచి కొనసాగుతున్న నీటి విడుదల

**గూడూరు మేజర్ న్యూస్:** సుంకేసుల రిజర్వాయర్ నుంచి దిగువకు నీటి విడుదల కొనసాగుతోంది. సుంకేసుల రిజర్వాయర్ ఎగువన వర్షాలు తగ్గుముఖం పట్టడంతో 5000 క్యూసెక్కుల మేరకు ఇన్ ఫ్లో తగ్గిందని డ్యాం జే.ఈ మహేంద్ర రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎగువ నుంచి సుంకేసుల రిజర్వాయర్ కు 8,917 క్యూసెక్కులు రాగా ఒక గేటును తెరచి దిగువకు 8758 క్యూసెక్కులు, కేసి కెనాల్ కు 159 క్యూసెక్కుల చొప్పున విడుదల చేయగా ప్రస్తుతం రిజర్వాయర్లు నీటి నిల్వ 1.110 టిఎంసి ఉందని ఆయన తెలిపారు.



కలెక్టర్ రంజిత్‌భాష చేతుల మీదుగా జ్ఞాపికను అందుకుంటున్న సుధాకర్‌గౌడ్

# మాయగాళ్ల చేతుల్లో..
# బియ్యం మాయం

- రాత్రికి రాత్రి దొంగతనం
- ఆదోనిలో రెవెన్యూ, రాజకీయం

ఎరక్కపోయి ఇరుక్కుపోయినట్లు అయింది. అధికార పార్టీ డైరెక్టర్ పరిస్థితి. ప్రత్యర్థులను ఇరికించాలని వచ్చి సొంత ఇంటి దొంగలు చేస్తున్న, ఘన కార్యాలను చూసి గుటకలు మింగాల్సి వచ్చింది. స్వామి భక్తిని చాటేందుకు వచ్చిన ఆ డైరెక్టర్ కు తన స్వామే ఈ దొడ్డిదారి అక్రమ వ్యాపారాలు చేయిస్తున్నాడు అని తెలిసి గుండెఝల్లుమంది. ఇక చేసేది లేక ప్రత్యర్థి వైసీపీపై కాస్త బురద జల్లి మెల్లగా జారుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక ఆదోని బియ్యం మాయగాళ్లతో చేతులు కలిపిన రెవెన్యూ యంత్రాంగం కాగితాల్లో కాకి లెక్కలు చూపి సరి చేశారు.



సివిల్ సప్లై డైరెక్టర్ చేతులు పట్టుబడ్డ వందల బియ్యం బస్తాలు..

**ఆదోని మేజర్ న్యూస్ :** కూటమి వచ్చాక కర్నూలు జిల్లా ఆదోని లో అక్రమార్కులు ఆరితేరి పోయారు.కొత్త కొత్త విధానాలతో అక్రమాలు చేసి అందరినీ ఆశ్చర్య పరుస్తున్నారు. ఆధార్ మార్పు లతో రిజిస్టర్ చేయించడం, చనిపోయిన వ్యక్తి భూములు కొట్టేయడం, రాత్రి కి రాత్రి పేదల బియ్యాన్ని మాయ చేయడం, చివరకు ప్రత్యర్థి నేతల పై నిందలు మోపడం చేసి ప్రజలను పిచ్చివాళ్లను చేస్తున్నారు.ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పెట్టలేడు.అయితే అధికార పార్టీకి చెందిన సివిల్ సప్లై డైరెక్టర్ మహేష్ నాయుడు ఆదోని పట్టణ శివారులో ఓ గోదాములో దాచి ఉంచిన వందలాది బస్తాల బియ్యం కళ్ళారా చూశారు. ఆయనతో పాటు ఓ వి.ఆర్.ఓ ఇద్దరు పోలీసులు ఉన్నారు. పేదలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యం వందలాది బస్తాలు ఓ గోదాములో నిలువ ఉంచడాన్ని అక్రమని ఆయనే స్వయంగా ప్రకటించారు. ఈ అక్రమ వ్యాపారం వెనుక వైసిపి నేతలు హస్తముందిని, మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి చేస్తున్నాడని నోరు పారేసుకున్నారు. తెల్లారేసరికి ఆ గోదాంలో ఉన్న బియ్యం పై దొంగలు పడ్డారు. దొంగ బియ్యాన్ని మాయం చేశారు. కేవలం 109 బస్తాలున్నట్లు రెవిన్యూ అధికారులు తేల్చేశారు. ఈ చీకటి వ్యాపారం వెనక ఎవరు ఉన్నారో తెలియని డైరెక్టర్ మహేష్ నాయుడు నిర్ఘాంత పోయారు. స్వామి భక్తి చాటాలని వచ్చి చతికిల పడ్డారు. ఇది కూటమి లోని ఇంటి దొంగల పని అని తెలుసుకుని అధికారులకు అప్పజెప్పి మెల్లగా అక్కడి నుంచి జారుకున్నారు.

**బియ్యం దొంగలను బయట పెట్టండి...మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి** ఆదోని పట్టణంలో అక్రమ వ్యాపారాలు, అవినీతి కార్యక్రమాలు ఎవరు చేస్తున్నారో ఏ పార్టీ నేతలు కొనసాగిస్తున్నారో అందరికీ తెలుసు. పేదల బియ్యం అమ్ముకోవాల్సిన దుస్థితి ఇంకా తమకు రాలేదని తేల్చి చెప్పారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోచుకుంటున్నావారే దొంగ దొంగ అని తామే నీతి మాటలు వల్లిస్తున్నారని మండిపడ్డారు. నీతి, నిజాయితీ,ధైర్యం ఉంటే కూటమినేతలు చేస్తున్న బియ్యం మాఫియాను అరికట్టాలని డిమాండ్ చేశారు.

## రక్తదానంతో ప్రాణాలను కాపాడుకుందాం : దేశాయి గురురాజరావు



రక్తదానం చేసిన దాతలకు ప్రశంసపత్రాలు అందిస్తున్న తెదేపా నాయకులు

**నందవరం, మేజర్‌న్యూస్ :** ప్రజాఆరోగ్యం కోరూతూ వారి అవసరాల మేరకు రక్తదానం చేయ్యడం కారణంగా ఎందరికో ప్రాణదాతలు అవుతారని నందవరం తెదేపా నాయకులు, దేశాయి కేబుల్ నెట్‌వర్స్ అధినేత దేశాయి గురురాజరావు. తెదేపా నాయకులు కాశీంవలి, మల్లెల ఆల్‌ఫ్రేడ్‌రాజు , రైస్‌మిల్లునారాయణరెడిలు పేర్కోన్నారు. శనివారం ప్రపంచ రక్తదానదినోత్సవం సందర్భంగా నందవరంలో రక్తదాన శిభిరంను దేశాయి నెట్‌వర్కుసౌజన్యంతో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలి వచ్చిన తెదేపా కార్యకర్తలు, నాయకులు, యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చెయ్యడంతో ఇతరుల ప్రాణాలు కాపడటమేకాక రక్తదానం చేసిన వారిలో రక్తంశుద్ధి చెంది అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండటానికి వీలు కలుగుతుందన్నారు. ప్రతి నాలుగు నెలలకు ఓ సారి రక్తదానం చెయ్యడంతో మనిషిలోని రక్తకణాల్లో కొవ్వుశాతం తగ్గుతుందనేది వైద్యనిపులు తెలుపుతున్నారన్నారు. కావున రక్తదానం చెయ్యడం మన ఆరోగ్యానికి చాలా మంచిదే అన్నారు. మనం అందించిన రక్తం బ్లడ్‌బ్యాంకుల్లో భద్రపరిచి అనారోగ్య సమస్యలతో రక్తం అవసరం ఉన్నవారికి అందించేందుకు దోహదపడిన వారవ అవుతామన్నారు. రామకృష్ణారెడ్డి ,సత్యారెడ్డి, కురువ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు లబ్ధి చేకూర్చే కార్యక్రమాలు నిర్వహణ

**– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఈ నెల 15వ తేదీ నుండి 30వ తేదీ వరకు ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ ద్వారా గిరిజనులకు లబ్ది చేకూర్చే కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శనివారం దర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ అభియాన్ బెనిఫిట్ శాచురేషన్ క్యాంపుల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 500లేదా అంతకంటే ఎక్కువ జనాబా కలిగిన, కనీసం 50శాతం గిరిజన నివాసితులు కలిగిన గ్రామాల్లో ధర్తీ ఆబా జన్‌జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 7గ్రామాలను ఈ పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. మంత్రాలయం మండలంలోని పరమాన్‌దొడ్డి, నెరణికి, హొళగుంద మండలంలోని హొళగుంద, కోగిలతోట, మద్దికెర మండలంలోని పెరవలి, మద్దికెర(తూర్పు), హంపా గ్రామాల్లో ఈ పథకం అమలు జరుగుతోందని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ గ్రామాల్లో గిరిజనులకు పక్కా గృహాలు, రోడ్లు, జలజీవన మిషన్ ద్వారా నీటి సరఫరా, ఆధార్, రేషన్ కార్డులు, క్యాస్ట్ సర్టిఫికేట్లు, పెన్షన్లు, గ్యాస్ కనెక్షన్లు, కిసాన్ క్రెడిట్ కార్డ్స్, ముద్రలోన్స్, పిఎం విశ్వ కర్మ తదితర అన్ని ప్రయోజనాలు అందేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి తులసిదేవి, సంబంధిత మండలాల ఎంపిడిఓలు, లైన్ డిపార్ట్‌మెంట్స్ అధికారులు పాల్గొన్నారు.

## సెలవురోజు కూడా సమ్మె చేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులు



సమ్మె చేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థలో ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికులు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఈ నెల 10వ తేదీ నుంచి సమ్మె చేస్తున్న విషయం విధితమే. అయితే సెలవురోజు అయిన శనివారం కూడా అక్కడే వంట–వార్పు చేపట్టి నిరసన చేశారు. దీంతో నగర ప్రజలకు నీటి కష్టాలు తప్పడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించి నీటి కష్టాలను తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# డిఎస్సీ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలి

- ఉపాద్యయలుగా నిలవాలి డిఎస్సి అభ్యర్థులకు మాజీ
- ఎంపి బుట్టా పిలుపు కోచింగ్ అభ్యర్థులకు బుట్టా
- ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజన వసతి



**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ప్రభుత్వ ఉపాద్యాయలుగా నియమితులు కావాలంటే చాలా కష్టసాధ్యంగా ఉంటుందని అభ్యర్థులు అధికం.. ద్యోగ అవకాశాలు తక్కువ ఉన్న నేపధ్యంలో పోటీలో నెగ్గుకుని అందరూ ఉత్తీర్ణులు కావాలనే సంకల్పంతో ముందుకు పోవాలం టూ కర్నూలు మాజీ ఎంపి, ఎమ్మిగనూరు వైకాపా సమన్వయకర్త బుట్టారేణుక పిలుపునిచ్చారు. గత ఏడు రోజులుగా వైకాపా కార్యలయం ఆవరణంలో బుట్టాపౌండేషన్ ఆద్వర్యంలో డిఎస్సీ అభ్యర్థులుగా చదువులను అభ్యసించడానికి వస్తున్న దాదాపు 80 అభ్యర్థులకు బోజనవసతుల ను కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాద్యాయులు కావలనే గురుతర బాద్యత కోరకు మీరు చేస్తున్న కృషికి రోజు ఒక్కపూట బోజన వసతులు కల్పించేందకు ముందుటున్న బుట్టా ఫౌండేషన్ మరిన్ని సేవలు చేసుకుంటూ ఎమ్మిగనూరు ప్రజలకోసం ముందుకు సాగుతుందన్నారు. అభ్యర్థులకు బుట్టాఫౌండేషన్ వ్యవస్థాపకులు బుట్టా శివనీలకంఠ, బుట్టారేణుక వడ్డించారు. అయితే డిఎస్సీ అభ్యర్థులు మాత్రం తన సొంత డబ్బుపెట్టి ఎక్కడ తిన్నా ఇంత రుచికరం, శుచికరం అయిన బోజనం అందదని కితాబునిస్తున్నారు.

**టీపాయింట్, రెస్టారెంట్ ప్రారంభంలో బుట్టా దంపతులు.. :** ఎమ్మిగనూరు పట్టణంలోని 25వ వార్డు వైకాపా నాయకులు వడ్డెనాగరాజు విశాలమార్ట్ ఎదురుగా టీ పాయింట్, రెస్టారెంట్ ఏర్పాటు చేసుకున్నారు. శనివారం బుట్టా దంపతుల చేతులమీదుగా ఆరంభించారు. నాణ్యమైన చాయ్, బోజనాలు అందించడం రెస్టారెంట్ ప్రత్యేకతగా నిలవాలని సూచించారు.

**పార్టీని కిందిస్థాయి నుండి బలోపేతం చేద్దాం..** 2024 ఎన్నికల్లా మరోమారు పుణరావుతం కాకుండా ఎమ్మిగనూరు పట్టణంలో ఓటు శాతం పెంచుకునే దిశగా మనం అడుగులేద్దాం అంటూ వైకాపా ఇంచార్జీ బుట్టారేణుక పట్టణ వైకాపా శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు . ఈసందర్భంగా ప్రతివార్డులో సమస్యలు తెలుసుకుంటూ మున్సిపల్ పాలనను ఉపయోగించుకుని ప్రజలకు మంచిచేసేం దకు ముందుండాలన్నారు. ప్రతి ఒక్కరిని కలుపుకుని పోవాలని కౌన్సిలర్లకు, పార్టీ ఇంచార్జలకు సూచించారు.

**నేడు బుట్టాప్రతుల్ ఆద్వర్యంలో విందు :** వైకాపా యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులు అయిన బుట్టా రేణుక, బుట్టా నీలకంఠల కుమారులు బుట్టా ప్రతుల్ ఎమ్మిగనూరు వైకాపా శ్రేణులకు ఆదివారం విందు ఏర్పాటు చేశారు. మాచానిసోమప్ప మెమోరియల్ హాల్ నందు ఆదివారం సాయంత్రం 7 గంటలకు ఈ కార్యక్రమానికి రావాలని పట్టణ , నందవరం, గోనెగండ్ల, ఎమ్మిగనూరు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలన్నారు.

## జగన్, భారతి రెడ్డిలు తక్షణమే క్షమాపణ చెప్పాలి

**– సాక్షి టివిని బ్యాన్ చేయాలి– తెలుగు మహిళా విభాగం డిమాండ్**




నిరసన తెలుపుతున్న మహిళలు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జగన్, భారతి రెడ్డి దంపతులు వెంటనే మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని తెలుగు మహిళా విభాగం నాయకురాల్లు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు జైనాబి, శ్రీదేవిలు మాట్లాడుతూ వైసీపీ హయాంలో మహిళ పట్ల అసభ్యకర వ్యాఖ్యలు చేస్తున్నా నిమ్మకు నీరెత్తినట్లు ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రజా నాయకుడుగా అర్హుడు కాదని అన్నారు. సాక్షి టివిలో ఓ కార్యక్రమంలో మహిళలను కించపరుస్తూ మాట్లాడినా ఇరువురు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. జగన్ పాలనలో మహిళలకు రక్షణ కరవైందనే విషయం ప్రజలకు విధితమే అని అన్నారు. మహిళల పట్ల ధ్వేషపూరిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నాయకులను మందలించకుండా వారిని ప్రోత్సహించడం హేయమైన చర్య అని అన్నారు. సాక్షి టివి డిబెట్‌లో అమరావతి మహిళలను కించపరిచే విధంగా మాట్లాడిన బొమ్మినేని శ్రీనివాస్, కృష్ణంరాజులపై వేటు వేయకుండా వారిని వెనకేసుకొస్తున్న జగన్‌రెడ్డి మానసిక పరిస్థితి ఎలా ఉందో ప్రజలు అర్థం చేసుకుంటున్నారని అన్నారు. తక్షణమే వారు క్షమాపణ చెప్పి సాక్షి టివి మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా విభాగం నేతలు పద్మావతి, జ్యోత్స్న, భారతి, తదితరులు పాల్గొన్నారు.

## మారెమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని అవుకు మెట్ట వద్ద వెలిసిన మారెమ్మ తల్లిని ప్రతిష్టించి 6సంవత్సరాలు పూరైన సందర్భంగా శనివారంనాడు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అమ్మవారి అనుగ్రహం ప్రజలపై ఉండి ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగింది.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

## - జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్ న్యూస్ :** రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక రెడ్ క్రాస్ సొసైటీ ఆవరణంలో వైద్య ఆరోగ్య శాఖ, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ రక్త దాత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో రక్తదానాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జూన్ 14 వ తేదీన ప్రపంచ రక్త దాత దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. అన్ని దానాల కంటే ప్రాణాలను నిలిపే రక్తదానం చాలా గొప్పదన్నారు.. రక్తదానం చేసిన వ్యక్తులను జూన్14 వ తేదీన ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా సన్మానం చేసుకుంటామన్నారు.. అదే విధంగా వారి సేవలకు కృతజ్ఞతలు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు... రక్తదానం చేయడం ఆరోగ్యానికి కూడా ఎంతో మంచిదన్నారు...ప్రపంచ రక్తదాతల దినోత్సవం థీమ్ ప్రతి సంవత్సరం మారుతూ ఉంటుందని, తమకు తెలియని వ్యక్తుల కోసం తమ రక్తాన్ని దానం చేసే నిస్వార్థ వ్యక్తులకు గుర్తింపుగా, ఈ సంవత్సరం



కలెక్టర్ రంజిత్‌భాష చేతుల మీదుగా జ్ఞాపికను అందుకుంటున్న దృశ్యం

"రక్తం ఇవ్వండి, ఆశను ఇవ్వండి కలిసి మనం ప్రాణాలను కాపాడుకుందాం" అనే థీమ్ తో ప్రపంచ రక్తదాతల దినోత్సవం జరుపుకుంటున్నా మన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం 5 కోట్ల మందికి రక్తం అవసరం ఉందన్నారు . బ్లడ్ డొనేషన్ కేంద్రాల ద్వారా కేవలం 3.5 కోట్లు మాత్రమే డొనేట్ అవుతుందన్నారు.. ఇంకా 1.5 కోట్లు కొరత ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.. రాష్ట్రంలో 6.5 లక్షల మందికి రక్తం అవసరం ఉంటే కేవలం 4 లక్షలు మాత్రమే డొనేట్ అవుతుందన్నారు.. కర్నూలు జిల్లాలో 45 వేలు అవసరం ఉంటే 35 వేల మాత్రమే డొనేట్ అవుతుందన్నారు.. ఆ కొరత ఉండడంతో రక్తం అత్యవసరం ఉండే వారు రక్తం దొరకక మరణించే అవకాశం ఉంటుంద న్నారు..రక్తదానం చేయడం ద్వారా మనిషి ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని కలెక్టర్ కోరారు. ప్రజల్లో రక్తదానం మీద అవగాహన కల్పించి రక్తదానం చేసే విధంగా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా పలువురు రక్తదానం చేశారు. వారికి కృతజ్ఞతలు తెలుపుతూ వారికి కలెక్టర్ జిల్లా సర్టిఫికెట్ లు అందచేశారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.శాంతి కళ, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కేజీ గోవిందరెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ కర్నూల్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ట్రెజరర్ రఘునాథ్ రెడ్డి, మాజీ చైర్మన్ శ్రీనివాసులు, కమిటీ సభ్యులు అరుణ, మధుసూదన,ప్రభాకర్ రెడ్డి, నరసింహ, భీమా శంకర్ రెడ్డి, ఎం జె.బాబురాజు ,కె.వి సుబ్బారెడ్డి, మీనాక్షి,సెక్రటరీ వెంకట కృష్ణుడు ,మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ట్రీబుల్ ఇంజన్ సర్కార్ : ఎమ్మెల్యే గిత్త

- చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్
- చంద్రబాబుకు పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే

**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** సంక్షేమం అభివృద్ధి చంద్రబాబు కు రెండు కళ్ళు లాంటివని అంతేకాక రాష్ట్రంలో ట్రీబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోందని నందికొట్కూర్ ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శనివారం పట్టణంలో సంగయ్య పేట కాలనీలో తల్లికి వందనం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల కుటుంబాలతో అడిగి తెలుసుకున్నారు. ముందుగా సూపర్ సిక్స్ లో భాగంగా తల్లికి వందనం పథకం నెరవేర్చిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి టిడిపి నాయకులు, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంత విద్యార్థులకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. మండల పరిషత్



సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

ప్రాథమిక , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగు ,బెల్టు బూట్లు , సాక్సులు తదితర వాటిని టిడిపి నాయకులు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ లు అందజేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు కూటమి ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేయడం అభినందనీయమని తెలిపారు. కూటమి ప్రభుత్వం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పేరు మీద ఈ పథకాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యా సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. చదువుతోనే విద్యార్థినీ విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శెట్టిపల్లి బేబీ, తహశీల్దార్ శ్రీనివాసులు, మండల విద్యాశాఖ అధికారి సుభాన్ ,మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, టిడిపి మహిళా విభాగం నాయకురాలు డాక్టర్ వనజ, బీసీ సంఘం నాయకులు వేణుగోపాల్, మల్లికార్జున రెడ్డి, లింగమయ్య, భరత్,ఆర్ట్ శ్రీను, సత్తార్ మియ్య, హుసేన్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 2025 నీట్ ఫలితాలలో ఎస్.డి.ఆర్ ఆకాంక్ష కళాశాల విజయభేరి.



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** జాతీయస్థాయిలో మెడికల్ కళాశాలలో ప్రవేశం కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన జాతీయ అర్హత పరీక్ష నీట్ 2025 ఫలితాలలో ఎస్ డి ఆర్ ఆకాంక్ష కళాశాల విద్యార్థులు జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించాలని ఎస్ డి ఆర్ ఆకాంక్ష కళాశాల చైర్మన్ శనివారపు కొండారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పి భువన్ తేజ 610 మార్కులు (ఆల్ ఇండియా ర్యాంక్ 221) పివి జితేంద్ర 543 మార్కులు ఆల్ ఇండియా (6586) వై దీక్షిత్ రెడ్డి 535 మార్కులు (ఆల్ ఇండియా ర్యాంక్ 8446) ముని జాహ్నవి 530 మార్కులు (ఆల్ ఇండియా ర్యాంక్ 9642) బి హనోక్ స్పురణ్ రాజ్ 424 మార్కులు ( ఆల్ ఇండియా ర్యాంక్ 8774(యస్సీ), వై అఖిల 414 మార్కులు ( ఆల్ ఇండియా ర్యాంక్ 10611(యస్సీ) లతో ప్రభంజనం సృష్టించారు. 2025 నీట్ ఫలితాలలో కేవలం ఒక్క బ్రాంచ్ నుంచే 40 మందికి పైగా విద్యార్థులు మెడికల్ సీట్లు సాధించగల ర్యాంకులు పొందడం రాయలసీమ కే గర్వకారణం అన్నారు. ఇంతటి అద్భుత ఫలితాలకు పాఠశాల స్థాయి నుంచే మెడి ఎయిమ్స్ కరిక్యులం కారణమని తెలిపారు. ఈ సందర్భముగా అత్యధిక ర్యాంకులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను మరియు ఇందుకు కృషి చేసిన అధ్యాపకులను చైర్మన్ యస్. కొండా రెడ్డి అభినందించారు ఇలాంటి అద్భుతమైన ఫలితాలను ప్రతి సంవత్సరం తమ కళాశాల విద్యార్థులు సాధిస్తున్నట్లు తెలిపారు అత్యధిక ర్యాంకులు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ తమకు ఈ ఫలితాలు రావడానికి గల కారణం తమకు బోధించిన అధ్యాపకులు మరియు అధ్యాపకేతర బృందం అని తెలిపారు అందుకు కృషి చేసిన అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం నకు కృతజ్ఞతలు తెలియజేసారు.

# గ్రేటర్ రాయలసీమ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించిన డి.ఎస్.పి ప్రమోద్



**ఆళ్లగడ్డ , మేజర్ న్యూస్ :** పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో శనివారం గ్రేటర్ రాయ లసీమ బాల్ బ్యాడ్మి ంటన్ పోటీలను ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రమోద్ రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకా రులను పరిచయం చేసుకున్నారు . ఈ సందర్భంగా జరిగిన సభలో ఆ యన మాట్లాడుతూ ఆళ్లగడ్డ పట్టణంలో రాయలసీమ స్థాయిలో బాల్ బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించడం ఎంతో గర్వకారణంగా ఉందని తెలిపారు. క్రీడాకారులు గెలిచినా.. ఓడినా సమానంగా తీసుకోవాలని సూచించారు. నిర్వాహకులు మాట్లాడుతూ బ్యాడ్మింటన్ పోటీలకు బహు మతులు స్పాన్సర్ చేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాది సుబ్బారెడ్డి తో పాటు కెవి సుబ్బారెడ్డి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఓపన్న కడాకారులు పాల్గొన్నారు.

# వైభవంగా గంగమ్మ తిరుణాల



విద్యుత్ అలంకారంలో దేవాలయం



అలంకారంలో గంగామాత

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఇంజేడు, రూపనగూడి గ్రామాల్లో శక్తి దేవతలు గంగామాత, పెద్దమ్మతల్లి జాతరలు రెండు రోజులుగా వైభవంగా జరుగుతున్నాయి. దేవాలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. అమ్మవారికి పంచామృతాభిషేకాలు, వివిధ రకాల పూలమాలలతో నూతన పట్టు వస్త్రాలతోనూ ప్రత్యేక అలంకారణ గావించారు. ఇంజేడు గ్రామంలో శనివారం పుట్ట బంగారు తేవడం, పొంగుపాల యాగం, సాయంత్రం బొల్లేవుల పోరాటం ఏర్పాటు చేశారు. రాత్రి 10 గంటలకు ప్రొద్దుటూరు ధర్మరాజు కళా బృందం వారిచే గంగా, కాటమరాజు, కథా కార్యక్రమం నిర్వహిస్తామని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ వేడుకల సందర్భంగా ఉయ్యాలవాడ పోలీసులు రెండు గ్రామాల్లో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# తల్లికి వందనం పథకం ప్రారంభం

## చిన్నారుల తల్లిదండ్రులకు ఆనందం...

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ల మేరకు తల్లికి వందనం పథకం కింద తల్లుల ఖాతాల్లో నగదు జమ చేసిన సందర్భంగా శనివారం పట్టణంలోని ఎంఎస్ ఆర్ కార్యా లయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పో రేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు చిన్నారులతో కలిసి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ చిన్నారుల చదువు కోసం కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం కింద తల్లుల ఖాతాలో కూటమి ప్రభుత్వం నగదు జమ చేయడం జరిగిందని, లబ్దిదారుల ఆనందానికి అవధుల్లేవని, తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేయడం మనమందరం నారా చంద్రబాబునాయుడుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, ప్యాపిలి మండల టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, బేతంచెర్ల పట్టణ బీసీ సెల్ నాయకులు లోకేష్‌గౌడ్, డోన్ మండల టిడిపి తెలుగుయువత అధ్యక్షులు కోనేటి కాశీవిశ్వనాథ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, చిన్నారులు పాల్గొన్నారు.



మన్నె సుబ్బారెడ్డి సమక్షంలో సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న చిన్నారి

# ఓర్వకల్ విద్యార్థికి నీట్‌లో 181వ ర్యాంకు

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** నీట్ 2025లో ఆల్‌ఇండియా స్థాయిలో ఓర్వకల్లు విద్యార్థికి 181వ ర్యాంకు వచ్చింది. ఓర్వకల్ మండలం హుస్సేనాపురం గ్రామానికి చెందిన గడెకారి కొండా సతీష్ చంద్ర రాయల్ నీట్‌లో ఆల్‌ఇండియా 181వ ర్యాంకు సాధించడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. తండ్రి వెంకట సుబ్బన్నరైతు, తల్లి నాగ శిరోమణి ఏఎన్‌ఎంగా విధులు నిర్వహిస్తున్నారు. ఎలాగైనా కుమారుడిని డాక్టర్‌గా చూడాలని తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు కూడా ఆశగా ఎదురుచూస్తున్నారు. నీట్‌లో ర్యాంకు సాధించడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.



నీట్‌లో ర్యాంకు సాధించిన విద్యార్థి
కొండా సతీ చంద్ర రాయల్

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



చాగలమర్రి: మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ యోగ చేసి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా కావాలని మండల ప్రత్యేక అధికారి జగ్గయ్య పిలుపునిచ్చారు శనివారం యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నేడు నంద్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల యందు యోగ (డెమో ) డెమో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా చాగలమరి మూడవ సచివాలయం నందు మండల ప్రత్యేక అధికారి జగ్గయ్య( జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ) మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో యోగ డెమో కార్యక్రమం నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విజయ్ కుమార్ మండల ఇంజనీర్ కొండా రెడ్డి గారు, మాస్టర్ ట్రైనర్స్ తేజస్విని, విష్ణు ప్రియ, ఉపాధి హామీ ఎపిఓ కాసిం సాహెబ్,మండల కోఆర్డినేటర్ రాజ్ కుమార్, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. రెండవ శనివారం సెలవు దినం కావడంతో ఒకరోజు ముందే శుక్రవారం యోగ కార్యక్రమాన్ని నిర్వహించి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు శనివారం యోగ డే ను జరుపుకోవడం జరిగింది. ఈ యోగ డే ప్రతి గ్రామ పంచాయతీలు నిర్వహించాల్సి ఉండగా మండల కేంద్రంలోని నిర్వహించడం కోసం మెరుపు



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** ప్రతిఒక్కరు యోగా చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యం ఉంటారని పెద్దకడుబూరు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ ఫిర్దౌస్. హెల్త్ సూపర్ వైజర్ లక్ష్మి నరసమ్మలు పేర్కొన్నారు. శనివారం పెద్దకడుబూరు మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామంలో స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో యోగా ఆంధ్ర కార్యక్రమంనిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యోగా సభ్యులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగా ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి రోజు ఉదయం. సాయంత్రం వేళలో ప్రతి ఒక్కరు యోగాసనం చేయడం వలన ఎలాంటి వ్యాధులు ధరిచేరవని వారు చెప్పారు. ఈ కార్యక్ర మంలో ఎంఎల్ హెచ్ పి. సుజాత. ఎఎన్ఎం జ్యోతి వైద్య సిబ్బంది ఆషావర్కర్ల తదితరులు పాల్గొన్నారు.



**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** ఉరుకు లు పరుగుల జీవితంలో ఒత్తిడిలో చిక్కుంటున్న సందర్భంలో రోజువారీ ఒత్తిడిని ఎప్పటికప్పుడు తొలగించుకోవడానికి యోగాను అలవాటు చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ రహమాన్, తహసీల్దారు పద్మావతి, ఎంపిడిఓ దస్తగిరి తెలిపారు.యోగ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల వ్యాప్తంగా ఉదయం గం.7 లకు అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు,సచివాలయ సిబ్బంది ప్రజలకు యోగ పై అవగాహన కల్పిస్తూ యోగ అవశ్యకతను తెలిపారు.ఇందులో భాగంగా బండ ఆత్మకురు సచివాలయం 1 నందు మండల స్థాయి అధికారులు యోగ కార్యక్రమంలో పాల్గొని ఆసనాలు వేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగాలతో పాటు ప్రజలు కొంత సమయం యోగ కోసం కేటాయించాలని తద్వారా ఒత్తిడిని జయించి మంచి ఫలితాలు సాధించ వచ్చని అన్నారు.ప్రస్తుత రోజుల్లో మానసిక ప్రశాంతత, పని ఒత్తిడిని జయించేందుకు యోగా సాధన ఎంతగానో ఉపయోగపడుతుందని తద్వారా మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని నిత్యం యోగా సాధన ద్వారా దీనిని సాధించవచ్చున్నారు. యోగా సాధన చేయడం ద్వారా ఎన్ని సమస్యలు ఉన్నా అధిగమిస్తూ ఆరోగ్యంతోపాటు ఆనందంగా ఉండవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అక్బర్, విఆర్వోలు యేసుపాదం,నాగేశ్వర రావు,యోగ శిక్షకులు నాగేశ్వర రావు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మండలంలోని అహోబిలం ఉన్నత పాఠశాల మరియు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం యోగా ఆంధ్ర డే కార్యక్రమాలను నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ కిషోర్ ఆధ్వర్యంలో మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది అందరూ యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ కిషోర్ మాట్లాడుతూ ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో కూడా యోగాంధ్ర డే కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే సిబ్బంది అందరికీ యోగాసనాలలో శిక్షణ ఇచ్చేందుకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఇన్చార్జి బాలస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.అహోబిలంలో యోగ డెమో కార్యక్రమంలో పాల్గొన్న తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి మండలంలోని అహోబిలం ఉన్నత పాఠశాల మరియు అహోబిలం ఆలయ ఆవరణలో శనివారం జరిగిన డెమో యోగా కార్యక్రమంలో తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి పాల్గొన్నారు. యోగ యొక్క ఆవశ్యకతను ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శోభ వివేకవతి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**ఉయ్యాలవాడ, మేజర్న్యూస్** : జూన్ 21న దేశ వ్యాప్తంగా నిర్వహించేబోయే యోగా కార్యక్రమానికి సన్నద్ధతగా స్థానిక ఏపీ మోడల్ స్కూల్ నందు మండల అధికారులు నమూనా యోగా శిక్షణా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. శిక్షకులు కరుణాకర్, శివప్రసాద్రెడ్డిలు అధికారులతో యోగా కార్యక్రమాన్ని చేయించారు. ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్బాబు, ఎంఈవో -2 ప్రతాప్రెడ్డి, కొండుపల్లె జడ్పీహైస్కూల్ పీఈటీ నరసింహులు, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ ప్రణీత్ కృష్ణ, అందరు విఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, వెలుగు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని సచివాలయ సిబ్బంది ప్రజలకు సూచించారు

శనివారం కలెక్టర్ రాజకుమారి గనియా ఆదేశాల మేరకు మండల పరిధిలోని క్రిష్టిపాడు గ్రామంలో సచివాలయ సిబ్బంది గీత, వర్ష, ఉజ్మా మాణిక్యమ్మ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం లో భాగంగా గ్రామంలోని సచివాలయం, ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, రైతుసేవా కేంద్రం వద్ద ప్రజలతోకలసి యోగసనలు చేశారు ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ యోగ వల్ల ఆరోగ్యవంతమైన జీవనం లభిస్తుందని వారు అన్నారు ఈ కార్యక్రమం లో సచివాలయం సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ గీత, డిజిటల్ అసిస్టెంట్ వర్ష, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉజ్మా, ఏ ఎన్ ఎం మాణిక్యమ్మ, అంగన్వాడీ సిబ్బంది మార్తమ్మ, సుశీల గ్రామైక్య వి ఓ ఏ షఫీయా ప్రజలు పాల్గొన్నారు



**వెలుగోడు, మేజర్న్యూస్ :** యోగా ఆసనాలు క్రమబద్ధంగా చేస్తే మన ఆరోగ్యం మెరుగు పడుతుందని ప్రతి రోజు యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి దూరం అవుతుందని ఎంపీడీఓ మధుసుధన్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని 5వ సచివాలయం పరిధిలో యోగా కార్యక్రమంను యోగా గురూజీ శాంతి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. ప్రతి రోజు 45 నిమిషాలు యోగా, ధ్యానానికి కేటాయించడం వల్ల మిగిలిన రోజంతా సంతోషంగా, ప్రశాంతంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ గౌడు, ఎంఈఓ బ్రహ్మం నాయక్, గ్రామ సర్పంచు జయపాల్, మండల ప్రజా పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి నరేంద్ర, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం, క్లస్టర్ ఇన్చార్జ ఖలీలుల్లా ఖాన్, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు 4వ సచివాలయంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు అమీర్ హంజా, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అమీర్ హంజా మాట్లాడుతూ యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని సమతుల్యం చేసే మార్గమని అన్నారు.





**ఓర్వకల్లు, మేజర్న్యూస్ :** యోగాతో మానసిక ఒత్తిడిని, శారీరక రుగ్మతలను తగ్గించుకోవచ్చని మండల ప్రత్యేక అధికారి, డ్వామా పిడి వెంకట రమణ అన్నారు. సభ్యులు, ప్రజా ప్రతినిధులతో చేపట్టవలసిన సామూహిక యోగాసనాలపై శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సామూహిక యోగాసనాలు (డెమో) కార్యక్రమం నిర్వహించారు. నన్నూరు గ్రామంలో తహశీల్దార్ విద్యాసాగర్ ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులతో కలిసి యోగాసనాలు చేశారు. హుసేనాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ రేఖ అమర్నాథ్రెడ్డి ఆద్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో యోగాసనాల కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు వారి రోజువారి పనుల ఒత్తిడితో సాగిస్తున్న జీవన విధానాలపై ఉపశమనం పొందేందుకు ప్రతిరోజు 30ని॥లు యోగా చేయాలన్నారు.

రోజు యోగా కార్యక్రమాల్లో పాల్గొని యోగాను ప్రతి ఒక్కరు జీవనశైలిగా అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, ప్రజా ప్రతినిధులు గోవిందరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, పాఠశాల టిఈటి హరి, యోగ అభ్యాసకులు నాగరాజు, భాస్కర్రెడ్డి, ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యమని ప్రతి వ్యక్తి రోజు వారి దినచర్యలో యోగా ఒక భాగం కావాలని నోడల్ అధికారి జివి.రమణరెడ్డి అన్నారు. శనివారం మండల వ్యాప్తంగా యోగా ట్రైల్ రన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు,సచివాలయ సిబ్బంది,యువత, ఉపాధ్యాయులు, ప్రజలు ప్రాప్రాతినిధులు ప్రతి ఒక్కరు యోగాలో పాల్గొని యోగాసానాలు చేసారు.ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి మాట్లాడుతూ ప్రతి మనిషి ఆరోగ్యంగా జీవించాలంటే జీవితంలో యోగ తప్పనిసరిగా చేయాలనీ అప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా జీవిస్తారని అందుకు రోజువారీ దినచర్యలో కొంత సమయం యోగాకు కేటా యించాలని సూచించా రు.ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి జివి.రమణరెడ్డి,తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీఓ రాణెమ్మ,తదితర మండల అధికారులు, ఉపాధి సిబ్బంది, వెలుగు సిబ్బంది, సచివాలయం సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది ప్రజా ప్రతినిధులు, ప్రజలు యువత తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా నిర్మూలన సదస్సు

### ః- ఎస్టిఎఫ్ సిఐ రాజేంద్ర ప్రసాద్

**కర్నూలు క్రైం, మేజర్న్యూస్ :** నాటుసారా నిర్మూలన, మద్యపానం వ్యసన విముక్తిపై శనివారం నగరంలోని బంగారుపేటలో అవగాహన సదస్సును నిర్వహించినట్లు ఎస్టిఎఫ్ సిఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్, ఎస్ఐ నవీన్ బాబు ఆద్వర్యంలో మద్యపాన విముక్తి గురించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. బాధ్యతారహితంగా మద్యం సేవిస్తే అనర్థాలు జరుగుతాయని ఆరోగ్య సమస్యలు వస్తాయని వాటి గురించి ప్రజలకు చక్కగా వివరించడం జరిగిందన్నారు. నాటుసారా తయారీ మానేసిన వారికి వివిధ రంగాల్లో శిక్షణ ఇవ్వడం ద్వారా ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు పొందేందుకు తామే అవకాశం కల్పిస్తామన్నారు. శిక్షణ పొందు జాబితాను తయారు చేయడం కోసం ఒక ప్రత్యేక బృందం ఏర్పాటు చేయడమైందని వారికి తమ పేర్లు ఇచ్చిన యడల వారు ఏఏ రంగాల్లో నైపుణ్యం ప్రదర్శించగలరో అటువంటి వారికి శిక్షణ ఇప్పించి తదుపరి ఉపాధి పొందేవిధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు పేట ప్రజలు, ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిఐలు

# టికెట్ల గోల్‌మాల్ పై జిల్లా అధికారుల విచారణ



కార్యాలయంలో విచారణ చేస్తున్న దేవాదాయ శాఖ అధికారులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది దేవస్థానంలో ఇటీవల జరిగిన గోల్ మాల్‌పై నంద్యాల జిల్లా దేవాదాయ శాఖ అధికారులు విచారణ చేపట్టారు. శనివారం దేవాదాయ కమీషనర్ ఉత్తర్వుల మేరకు నంద్యాల జిల్లా దేవాదాయ శాఖ అధికారి మోహన్ మహానంది దేవస్థానంలో విచారణ చేపట్టారు. భక్తులకు దర్శనం కొరకు విక్రయించే రూ.20 కౌంటర్ నందు సిబ్బంది అవకతవకలు పాల్పడినట్లు నిర్ధారించారు. ఈ అవకతవకలకు కారణమైన ఏజెన్సీ ఉద్యోగిని విధుల నుంచి తొలగించేందుకు ఆదేశాలు జారీ చేశారు. కేవలం 4 టికెట్లు మాత్రమే గోల్‌మాల్ జరిగాయని ఆయన పేర్కొన్నారు.

**విచారణపై పలు విమర్శలు :** మహానంది దేవస్థానంలో టికెట్ల గోల్‌మాల్‌పై జరిపిన విచారణ పలు విమర్శలకు తావిస్తుంది. కొండను త్రవ్వి ఎలకను పట్టిన సామేతగా ప్రజలు విమర్శిస్తున్నారు. టికెట్లు విక్రయించే వారిని వదిలేసి టికెట్లు తీసుకోండి అని భక్తులకు తెలిపే వారిపై చర్యలు తీసుకోవడం పలు విమర్శలకు తావిస్తోంది. విధుల నుంచి తొలగించిన ఏజెన్సీ ఉద్యోగికి సరిగ్గా కళ్లే కనిపించవని ఆయన ఏలా టికెట్లు విక్రయిస్తారని ప్రజలు చర్చించుకుంటున్నారు. అసలు ఉద్యోగులను వదిలేసి ఎవరినో బాధితులను చేయడం ఎంత మటుకు సమంజసమని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆ ఉద్యోగిని బలవంతంగా ఒప్పించారన్న విమర్శలు తావిస్తున్నాయి. దేవాదాయ శాఖ అధికారులు జరిపిన విచారణపై ప్రజలు, భక్తులు పలు విధాలుగా చర్చించుకుంటున్నారు.

# శక్తియాప్ రిజిస్ట్రేషన్ చేసుకోండి.. ఆపద నుంచి రక్షణ పొందండి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** మహిళలు, చిన్నారుల భద్రత కొరకు శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకొని రక్షణ పొందాలని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్‌రాణా అన్నారు. ఎస్పీ సూచనల మేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా 6 ప్రత్యేక శక్తి బృందాలను ఏర్పాటు చేశారు. నిరంతరం పాఠశాలలు, కళాశాలల వద్ద గస్తీ నిర్వహిస్తూ విద్యార్థినీలు ఎదుర్కొంటున్న ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే చట్టాలపై అవగాహన కలిస్తూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి



అవగాహన కల్పిస్తున్న సీఐ గౌతమి

వివరిస్తున్నారు. పట్టణ శివారు ప్రాంతాల్లోని కాలనీల్లో శక్తి వారియర్ గ్రూపు ఏర్పాటు చేసి గ్రూపుకు ఒక శక్తి మెండర్‌గా వ్యవహరిస్తారని అన్నారు. మహిళ, బాలికల హాస్టల్‌లలో సీసీ కెమోరాలు ఏర్పాటుపై సూచించారు. వారి సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులకు తెలియజేస్తారని అన్నారు. ఇప్పటి వరకు పాఠశాలలు, కళాశాలల్లో 39 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. శక్తి యాప్ ద్వారా బాధితులకు తక్షణ సహాయం చేసే అవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు.

# అగ్రహారం ఆంజనేయస్వామికి విశేషంగా పూజలు



**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుందకు కిలో మీటర్ దూరంలో ఉన్న అగ్రహారం ఆంజనేయస్వామికి శనివారం భక్తులు విశేషంగా పూజలు చేశారు. ముందుగా గణపతి పూజా కార్యాక్రమాన్ని నిర్వహించి స్వామి వారికి పంచామృతాభిషేకం,సుప్రభాతసేవా,మహా మంగళారతి పూజలను విశేషంగా నిర్వహించారు.స్వామి వారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదం అందించారు.ఆదేవిధంగా స్థానిక కోటాంజనేయస్వామి, బాలాంజనేయస్వామి దేవాలయంలో కూడా భక్తులు విశేషంగా పూజలు చేశారు.

# రక్తదానం ఎందరికో ప్రాణదానం



రక్తదానం చేస్తున్న ఎన్‌సిసి విద్యార్థులు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :**నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో దాదాపుగా 8 రోజులుగా జరుగుతున్న ఎన్‌సిసి కంబైన్డ్ యాన్యువల్ శిక్షణ శిబిరంలో ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా 31మంది ఎన్‌సిసి క్యాడెట్స్ రక్తదానం చేయడానికి జిల్లా సర్వజన ఆసుపత్రికి వచ్చారు 150మంది ఎన్‌సిసి క్యాడెట్స్ ర్యాలీగా ఎన్‌జిఓస్ కాలనీ నుంచి రక్తదానంపై అవగాహన కల్పించారు. ర్యాలీని క్యాంప్ కమాండెంట్ కల్నల్ జోబి ఫిలిప్, రామకృష్ణ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా అందరూ రక్తదానం చేయాలని ప్రాణాపాయ స్థితిలో రక్తం ఎంతో అవసరం అని ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర ఆపరేషన్ జరిగినప్పుడు రక్తం అవసరం అవుతుందన్నారు. కళాశాల ఛైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ఎన్‌సిసి క్యాడెట్స్‌ను అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ శ్రీప్రియ, ఎన్‌సిసి అధికారులు పాల్గొన్నారు.

# గురురాఘవేంద్ర బ్యాంకు కోచింగ్ విద్యార్థుల రక్తదానం



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న మౌలాలిరెడ్డి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :**ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శ్రీగురురాఘవేంద్ర విద్యాసంస్థలు, విజయబ్లడ్ బ్యాంకు, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ గురురాఘవేంద్ర బ్యాంకు కోచింగ్ సెంటర్ ప్రాంగణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈశిబిరాన్ని శ్రీగురురాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలిరెడ్డి ప్రారంభించారు. 50మంది విద్యార్థులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మౌలాలిరెడ్డి మాట్లాడుతూ రక్తదానం ద్వారా మరొకరి ప్రాణాలు కాపాడడానికి అవకాశం ఉంటుందన్నారు యువత రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి రమేష్, సద్దాం, సిబ్బంది పాల్గొన్నారు.

# బెళగల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా సుంకన్న



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** బెళగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బైరపోవు సుంకన్నను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం నియమకపత్రాన్ని అనంతరత్నం మాదిగ అందచేశారు. ఈ సందర్భంగా అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ రాష్ట్రం, జిల్లా అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. రాహుల్‌గాంధీ, ఏఐసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతిఒక్కరు సైనికుల వలె పోరాడాలన్నారు. అనంతరం బైరపోగు సుంకన్న మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం తనను గుర్తించి బెళగల్ మండలానికి అధ్యక్షులుగా నియమించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలో ప్రతిఒక్కరిని కలుపుకొని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎం ఖాద్రి పాషా, మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి ఎన్ సుంకన్న, నాయకులు సదానందం తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయళ్ళు అరెస్టు

## రూ1600 లు నగదు స్వాధీనం

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పోలీసు స్టేషన్ పరిధిలోని హులికన్వి గ్రామానికి సమీపంలోని జామచెట్టు కింద 5గురు వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్న సమాచారంఅందుకున్న పెద్దకడుబూరు ఎస్ఐ నిరంజన్ కుమార్ రెడ్డి. పోలీసు సిబ్బంది శనివారం పేకాట స్థావరంపై దాడి చేసి అందులో వారివద్ద నుండి రూ 1600లునగదును స్వాధీనం చేసుకుని ఐదు మందిని అరెస్టు వారిపైకేసు నమోదు చేసుకుని రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్ఐ నిరంజన్ కుమార్ రెడ్డి విలేకరులకు తెలిపారు.

# సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి



సహాయ నిధి చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యేజయ సూర్య

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరు మండల పరిధిలో ని తలముడిపి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే జయసూర్య శనివారం పంపిణీ చేశారు. సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. మండల పరిధిలోని తలముడిపి గ్రామంలో హసీనా తబుసుం 62470 సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అందజేశారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గిత్త లబ్ధిదారులతో మాట్లాడుతూ తల్లికి వందనం పథకం సీఎం చంద్రబాబు నారా లోకేష్ తల్లి అకౌంట్లో ఈనెల 12వ తేదీన జమ చేశారు లబ్ధిదారులకు అందరికీ వచ్చాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు . గత ప్రభుత్వంలో ఒకరికి మాత్రమే అమ్మబడి ఇచ్చేవారని చంద్రబాబు ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అందజేశారని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ సుధాకర్ యాదవ్ తలముడిపి సీనియర్ నాయకులు వంగాల శివ రామిరెడ్డి, పలుచన మహేశ్వర్ రెడ్డి గుండం సర్వోత్తమ్ రెడ్డి నాగలూటి సీనియర్ నాయకులు సంపంగి రవీంద్ర బాబు ఐటీడీపీ కన్వీనర్ ఇంతియాజ్ భాషా పాల్గొన్నారు

# సిఎం చిత్ర పటానికి పాలాభిషేకం



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకంలో తల్లికి వందనం పథకం అమలు పరిచినందుకు శనివారం పెద్దకడుబూరు మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు తనయుడు మంత్రి లోకేష్ చిత్ర పటాన్నికి రాష్ట్ర టిడిపి తెలుగు రైతు విభాగం అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి. హనుమాపురం ఎంపిటిసి నరవ శశిరేఖ. టిడిపి నాయకులు కార్యకర్తలు కలసి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తల్లికి వందనం పథకం కింద విద్యార్థులు తల్లిదండ్రులు అకౌంట్ లోడబ్బులు వేయడం జరిగిందని వారు తెలిపారు. అలాగే వైసిపి నాయకులు చేసిన అసత్య ప్రచారాలన్ని ఈరోజున తేటతెల్లంయ్యిందని వారు విమర్శించారు. అధేవిధంగా రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలకు మరిన్ని పథకాలు అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లికి వందనం పై హర్షం



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తల్లులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :**సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో చెప్పిన వాగ్దానాన్ని తల్లికి వందనం పథకం అమలు చేసినందుకు కూటమి ప్రభుత్వంపై పిల్లల తల్లులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక 16వ వార్డులో మాజీ కౌన్సిలర్ దాదా సాహెబ్, వార్డు ప్రధాన కార్యదర్శి కేయండి ఫారూక్, యూనిట్ ఇంచార్జి కామార్తి మహేష్ ల ఆధ్వర్యంలో తల్లులు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంత మంది పిల్లలు ఉన్న అందరికీ వర్తించే విదంగా అమలు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వరరెడ్డిలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు జిలాని బాషా, దాదా ఖాలందర్, రఘు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# జిల్లా వ్యవసాయ శాఖ బదిలీల్లో తిరకాసు

- జూనియర్ అసిస్టెంట్ల బదిలీల్లో మార్పులు
- కొత్త పోస్టుల్లో చేరిన కొద్ది గంటల్లోనే ఎక్కడి వారు అక్కడికే బదిలీ
- ఇరువురికి స్థానాల మార్పు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** వ్యవసాయ శాఖలో బదిలీలు గందర గోళంగా మారాయి. సాధారణ బదిలీల ప్రక్రియలో భాగంగా ఈనెల 9వ తేదీన వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకుల నుంచి మండల వ్యవసాయా ధికారుల వరకు పెద్ద ఎత్తున బదిలీలు చేశారు. పని చేస్తున్న స్థానాల నుంచి తక్షణం రిలీవ్ అయి కొత్త పోస్టుల్లో చేరాలని ఆదేశాలు ఇచ్చారు. కొద్ది గంటల్లోనే బదిలీల్లో భారీగా మార్పులు చోటు చేసుకోవడం చకచకా జరిగిపోయింది. పెద్ద ఎత్తున పైరవీలు... భారీగా ముడుపులు ముట్టజెప్పారేమో మొదట బదిలీ చేసిన వారిలో ఇద్దరికి స్థానాలు మారుస్తూ గత బుధవారం మరో ఉత్తర్వులు ఇచ్చారు. పైరవీలు, ముడుపులు, ఎమ్మెల్యేల సిఫారసు లేఖలకే ప్రాధాన్యమిచ్చారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జూనియర్ అసిస్టెంట్ల బదిలీల్లో మార్పులు జరగడం చర్చనీయాంశమ వుతోంది. కొత్త పోస్టుల్లో చేరిన కొద్ది గంటల్లోనే యధా స్థానాలకు మార్పులను చేర్చాల్సి రావడం పట్ల వ్యవసాయ శాఖలో సిబ్బంది భగ్గుమం టున్నారు. వివరాల్లోకి వెళ్తే.. కర్నూలు ఏడీఏ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ కాశన్న గత 25 ఏళ్ళుగా కర్నూలు ఏడీఏ, జేడీఏ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తు న్నారు. కూటమి ప్రభుత్వం ఈ మధ్య జరిపిన బదిలీల్లో కాశన్నను ఆదోని ఏడీఏ కార్యాలయానికి బదిలీ చేశారు. నంద్యాల ఏడీఏ కార్యాలయంలో గత 14 ఏళ్ళుగా విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ నాగరాజును కర్నూలు ఏడీఏ కార్యాలయానికి బదిలీ అయ్యారు. సాధారణ బదిలీల ప్రక్రియలో భాగంగా ఈనెల 9న నాగరాజు కర్నూలుకు, కాశన్న ఆదోనికి బదిలీల ఉత్తర్వులు వెలువడ్డాయి. కానీ తిరిగి 11వ తేదీ బుధవారం వారిని తిరిగి యధాస్థానాలకు పంపి స్తూ మరో ఉత్తర్వు వెలువడింది. ఈ బదిలీ మా ర్పుల్లో కర్నూలు డీ ఎవో కార్యాలయంలో ఓ అధికారి చక్రం తిప్పారన్న ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ఒకే ప్రాంతంలో 25 ఏళ్లు, 14 ఏళ్ళుగా విధులు నిర్వహిస్తున్న వీరిని తిరిగి యధా స్థానాల్లో కొనసాగించడంపై కొందరు అధికారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. బదిలీల్లో మార్పులు వివాదా స్పంగా మారక ముందే ఆ ఇద్దరి బదిలీలపై ఉన్నతాధికారులు మరోసారి పరిశీలిస్తే బాగుం టుంద న్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.



నంద్యాల ఏడిఏ కార్యాలయం

# ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తాం

- ఇరువర్గాలతో అధికారుల చర్చలు
- కంచి ఏర్పాట్లను అడ్డుకున్న గ్రామస్తులు
- కర్నూలు జాయింట్ కలెక్టర్

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని చట్నేహళ్ళి బీసీ గ్రామస్తులు స్మశాన వాటికకు కంచ వేయడానికి వెళ్ళిన అధికారులను అడ్డుకోవడంతో మాకు కొన్ని సంవత్సరాల నుండి ఇక్కడే స్మశాన వాటిక ఉంది. ఇక్కడే శాశ్వత పరిష్కారం కొరకు మాకుచూపాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్మశాన వాటికలో ఉధృతం నెలకొనడంతో జాయింట్ కలెక్టర్ నవ్య అక్కడికి చేరుకొని అడ్డుకున్న బీసీ వర్గంను ఉద్దేశించి జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని జాయింట్ కలెక్టర్ నవ్య మంత్రాలయం మండలం చట్నేహళ్ళి గ్రామస్థులను హెచ్చరించారు. శనివారం ప్రభుత్వ అధికారులు వివాదంలో ఉన్న స్మశాన వాటిక స్థలానికి కంచె ఏర్పాటు చేయడానికి గ్రామానికి వచ్చారు. బీసీ వర్గానికి చెందిన మహిళలు, పురుషులు కంచే వేయడానికి అడ్డుపడడంతో ఉద్రిక్తత నెలకొంది. దీంతో జెసి హుటాహుటీన గ్రామానికి చేరుకొని వారితో చర్చలు జరిపారు. ఆందోళనను ఉద్రిక్తత చేస్తే కేసు నమోదుచేసి జైల్లో పెట్టాల్సి వస్తుందని వారికి తెలిపారను. ఇరువర్గాలతో చర్చలు జరిపిన ఫలించకపోవడంతో కంచే వేయడం వాయిదా పడింది. గ్రామాల్లో ప్రశాంత వాతావరణ కలిగి ఉండాలని అధికారులు సూచించారు. గ్రామంలో ఏలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎమ్మిగనూరు డిఎస్పీ, మంత్రాలయం సిఐ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ వెంట ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మిగనూరు డిఎస్పీ ఉపేంద్ర బాబు, మంత్రాలయం తహశీల్దార్ రవి, సిఐ రామాంజులు,ఎస్.ఐ శివాంజులు, మాధవరం ఎస్.ఐ విజయ్ కుమార్,తదితర సిబ్బంది ఉన్నారు.


గ్రామస్తులు ఉద్దేశించి మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

# తాగునీటిలో " కోడిరక్తం " కలుషితమే..!

- నిర్ధారించిన మున్సిపల్ కమీషనర్
- మహబూబ్ నగర్ కాలనీకి తాగునీరు నిలిపివేత
- మూడురోజుల్లో పైపులైన్ల మరమ్మత్తులు
- అంతవరకు ట్యాంకర్లతో నీటిసరఫరా
- 'సూర్య ' ఎఫెక్ట్ ' పత్రికను అభినందించిన కాలనీ వాసులు


మహబూబ్ కాలనీ వాసులతో కమీషనర్ విచారిస్తున్న దృశ్యం



**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగనూరు పట్టణ శివారు కాలనీ మహబూబ్‌నగర్ కాలనీలో తాగునీటి కొలాయిల ద్వార కోడి రక్తం కలుషితంగా నీరు అందినమాట వాస్తవమే అని మున్సిపల్ కమీషనర్ గంగిరెడ్డి నిర్ధారించారు. శనివారం నేటి దినపత్రిక 'సూర్య ' నందు " తాగునీటిలో ' కోడిరక్తం ' అనే శీర్షిక ప్రచురి తం అయ్యింది. దీంతో పాలకులు, మున్సిపల్ అధికా రులతో కమీషనర్ శనివారం ఉదయం మహబూబ్ కాలనీని సందర్శించారు.తాగునీటి కులాయిల ద్వారా వచ్చిన నీటిని పరిశీలించారు. ఎక్కడ నుండి ఇంత దుర్వాసన అయిన తాగునీరు వస్తుందని గమనించిన అధికారులు ఆ ప్రాంతంలో ముమ్మరంగా పైపులైన్లను జల్లడ వేసి గాలించారు. కాలనీకి సమీపంలో పైపులైన్‌కు చిల్లులు పడినట్టు గుర్తుంచారు. కర్నులు– గూడూరు బైపాస్ రహదారికి ఆనుకుని ఉన్న తగ్గుప్రాంతంలో నీరు నిల్వ ఉండటం అక్కడ సమీపంలో ఉన్న కోళ్లఫారం నుండి వెలికి పడిన వ్యర్థాలతో నీరు కలుషితం అవుతున్నాయని తెలుసుకున్నారు. చిల్లులు పడిన తాగునీటి పైపులైన్‌లు మరమ్మత్తులు చేయించడానికి జేసిబిలతో తవ్వించి కలుషితంగా తాగు నీరు రాకుండా బిరుడా వేశారు. మూడు రోజులలో పైపులైన్ ఏర్పాటు చేసి శుద్ధజలం కాలనీ వాసులకు అందిస్తాం అని మేజర్‌న్యూస్‌తో వివ రణ అందించారు. అంతవరకు మున్సిపల్ ట్యాంకర్లతో కాలనీ వాసులకు నీరు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడ తాం అన్నారు. అక్కడకు సమీపంలో ఉన్న కోళ్ల పాంల వ్యాపారులకు వ్యర్థాలను దూరంగా వేసుకోవాలని హెచ్చ రించారు. లేని పక్షాన కోళ్ల ఫాం లను సీజ్ చెయ్యడం జరుగుతుందన్నారు. నిబంధనల పాటించాలని లేకపోతే చర్యలు ఉంటాయన్నారు. ఇదిలా ఉండగా మహబూబ్ కాలనీ వాసులకు పదిరోజులుగా దుర్వాసనతో కూడిన నీళ్ల సమస్యపై సూర్య వెలుగులోకి తీసుకురావడంతో కాలనీ వాసులు నేటిదినపత్రిక సూర్యపత్రికను ప్రసంసించారు.

# మానవత్వం చాటుకున్న మంత్రి బి.సి


ప్రమాదానికి గురైన వారిని పరామర్శిస్తున్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి మరోసారి తాను మానవతా వాదినని నిరూపించుకు న్నారు. శనివారంనాడు కోవెలకుంట్ల మండలంలోని భీమునిపాడు గ్రామం లో బైక్‌పై వస్తూ ప్రమాదానికి గురైన భార్యా భర్తలను చూసి తక్షణమే స్పందించి తన కాన్వాయ్‌ను ఆపి వారిని పరామర్శించారు. ప్రమాదం లో తగిలిన దెబ్బలను గురించి బాధి తులను అడిగి తెలుసుకొని ఆందోళన కు గురి కావద్దని ధైర్యం చెప్పారు. ప్రమాదంలో బాధితులకు స్వల్ప గా యాలు కావడంతో ప్రాథమిక చికిత్స అందించేందుకు ఆసుపత్రికి తరలిం చారని అధికారులు సూచించారు.

# మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**– టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి**


సమావేశంలో మాట్లాడుతున్న పాలకుర్తి తిక్కారెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** గత సార్వత్రిక ఎన్నికల ముందు సూపం సిక్స్ పథకాలు ప్రకటించి అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేసి ప్రజలకు ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌లు నిలబెట్టుకున్నారని టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. శనివారం జిల్లా తెదేపా కార్యాలయంలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లుతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతమంది పిల్లలు బడులకు వెళుతుంటే అంతమంది తల్లుల ఖాతాల్లో రూ.13వేలు చొప్పున జమ చేసి ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చు కున్నారన్నారు. అయితే వైసిపి నాయకులు మాత్రం ఇది జీర్ణించుకోలేక ర్యాం గింగ్ చేసినట్లు తల్లికి వందనం మీకు వచ్చిందా..మీకు వచ్చిందా..అంటూ విద్యార్థుల తల్లిదండ్రులను అవహేలనగా ప్రశ్నిస్తూ వారి అసూయను వెళ్లగక్కుతున్నారన్నారు. వైసిపి వారు నిజాలు తెలుసుకోవాలనుకుంటే ఈ నెల 23న మా వెంట రండి ఇంటింటికి వెళదాం తల్లికి వందనం కింద ఎవరికి ఎంత వచ్చింది విద్యార్థుల తల్లిదండ్రులే మీకు చెబుతారని సవాల్ చేశారు. సిఎం చంద్రబాబునాయుడు ఒక విజన్‌తో ముందుకు వెళుతున్నారని ఇందులో భాగంగా రాయలసీమను ముఖ్యంగా కర్నూలు జిల్లాను అభివృద్ధి పథంలో పయనింపచేస్తున్నారని గుర్తు చేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌లకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్లయ్య చౌదరి, మహేష్‌గౌడ్, సత్రం రామక్రిష్ణుడు, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలపాలిట వరం ముఖ్యమంత్రి సహాయ నిధి



**బనగానపల్లెమేజర్, న్యూస్:** ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరంగా మారిందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. శని వారం నాడు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార విడుదలైన రూ.25లక్షల రూ పాయల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. అనారోగ్యంతో బాధ పడుతూ వైద్య చికిత్సలకు ఇబ్బంది పడుతున్న పేద వారికి చంద్రబాబునాయుడు సహాయ నిధి ద్వార వారికి ఆర్థికంగా లబ్ది చూకూరు తున్నారన్నారు. నేడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార ఎన్నో ప్రా ణాలు నిలబెట్టిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. 42మంది లబ్దిదారులు 25,31,408 రూపాయలు చెక్కులను మంత్రి బి.సి చేతుల మీదుగా అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్దిదారులు తమ సంతోసాన్ని వ్యక్తపరిచారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలి

**– సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు**



రక్తదాతలను సన్మానిస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** ప్రతిఒక్కరు రక్తదానం చేసి ప్రాణ దాతలు అవ్వాలని ప్రభుత్వ ఆసుపత్రి సూప రింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు అన్నారు. కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆసుపత్రి ఆవరణ నుండి రాజ్‌విహార్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధన్వంతరి హాల్‌లో వివిధ సొసైటీ వారు ఎంతోమందికి రక్తదానం చేసిన వారికి మొమెంటో అందచేసి శాలువా, పూలమాలతో సత్కరించి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. ఆపదలో, అత్యవసర శస్త్ర చికిత్సల్లో ఉన్న వారి కోసం ప్రాణదాతలు కావాలన్నారు. కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ మాట్లాడుతూ ప్రాణపాయ స్థితిలో ఉన్న ఎంతోమందికి రక్తం లేక చనిపోతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయని అందువల్ల ప్రతిఒక్కరు విధిగా తమ రక్తాన్ని బ్లడ్ బ్యాంక్‌లో దానం చేయాలని దీనివల్ల ఎటువంటి ఆరోగ్య సమస్యలుం డవన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రమణ్యం, అడిషనల్ డిఎంహెచ్ఓ, లెప్రసి టిబి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భాస్కర్‌రాజు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ డా. కిరణ్ కుమార్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డా. రంగస్వామి పాల్గొన్నారు.